జిల్లా కేంద్రంలోని ప్రధాన దవాఖాన వద్ద నిర్మించిన స్మార్ట్ టాయిలెట్‌కు తాళం వేసి ఉండడంతో పార్క్ చేసిన అంబులెన్స్‌లు

కొత్త చెరువు వద్ద వృథాగా ఉన్న స్మార్ట్ టాయిలెట్

స్మార్ట్ టాయిలెట్లు వృథా

- రూ.అరకోటి వెచ్చించారు.. తాళం వేశారు..

బహిరంగ మలవిసర్జన రహిత పట్టణంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి సిరిసిల్ల బల్దియా అధికారులు నీళ్లొదిలారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జాతీయస్థాయి గుర్తింపు రాగానే విస్మరించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. నిత్యం జనంతో రద్దీగా ఉండే రహదారులపై స్మార్ట్ టాయిలెట్ల పేరిట ఒక్కో దానికి రూ.11లక్షలు వెచ్చించి నాలుగింటిని నిర్మించారు. ప్రధాన దవాఖాన వద్ద నిర్మించిన టాయిలెట్‌ను పాలకవర్గం ప్రారంభించింది. అందుబాటులోకి తేకపోవడంతో తెరవకుండానే తాళం పడింది. దీంతో అంబులెన్సులకు పార్కింగ్ స్థలంగా మారింది. స్మార్ట్ టాయిలెట్‌కు తాళం వేసి ఉండడంతో అర్జంట్‌గా వేస్తే ఎక్కడికి వెళ్లాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకుని సార్ట్ టాయిలెట్లను అందుబాటులోకి తీసుకొచ్చి ఇబ్బందులు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

-రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 23 (నమస్తే తెలంగాణ)

సంబురంగా పాఠశాల వజ్రోత్సవం

- అంగరంగ వైభవంగా వేడుకలు
- పాల్గొన్న మూడు జనరేషన్ల పూర్వ విద్యార్థులు

వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 23: వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేటలో 75 ఏండ్ల కిత్రం 1949లో ప్రారంభమైన ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం వజ్రోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మూడు జనరేషన్లకు సంబంధించిన పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. పాఠశాలలో ఇప్పటి వరకు దాదాపు 5 వేలకు పైగా విద్యార్థులు చదువుకున్నారు. ప్రముఖ ఒగ్గుకథ కళాకారుడు మిద్దె రాములు, శాతవాహన యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ సంకసాల మల్లేశం, తదితరులు ఇదే పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. కాగా, ఆదివారం నిర్వహించిన వేడుకకు శాతావాహన యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ సంకసాల మల్లేశం తోపాటు దాదాపు వెయ్యి మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. బ్యాచ్‌ల వారీగా ఫొటో సెషన్‌లో పాల్గొని.. గత స్మృతులను గుర్తుకు తెచ్చుకున్నారు.

వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు

ప్రతి ఒక్కరికి జ్ఞాపిక

వేడుకకు హాజరైన ఉపాధ్యాయులతో పాటు పూర్వ విదార్థులకు బ్యాచ్‌ల వారీగా జ్ఞాపికలు అందజేశారు. వేడుకలకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. సాయంత్రం కల్చరల్ కార్యక్రమాలను నిర్వహించగా, రాత్రి వరకు వేడుకలు కొనసాగాయి. కాగా, ఒకే పాఠశాలలో చదివిన మూడు జనరేషన్ల వారు వేడుకకు హాజరు కావడం విశేషం. హన్మాజీపేటకు చెందిన ఆది రాములు అతడి కొడుకు జలంధర్, మనమరాలు హిమవర్షిని వేడుకకు హాజరయ్యారు. మూడు తరాలకు చెందిన పూర్వ విద్యార్థులు చదవిన పాఠశాలగా హన్మాజీపేటకు గుర్తింపు లభించింది.

చాలారోజుల తర్వాత స్నేహితులను కలిశాం

చాలారోజుల తర్వాత స్నేహితులను కలిశా. వజ్రోత్సవాలు తమను కలిసేలా చేశాయి. మాలానే చాలా మందికి హన్మాజీపేట పాఠశాల ఈ రోజు వేదికగా మారింది. వజ్రోత్సవాల సందర్భంగా ముందస్తుగా సమాచారం ఇవ్వడం అందరం కలుసుకున్నాం. ఏర్పాట్లు కూడా బాగున్నాయి. అందరికీ భోజన వసతి కల్పించాం. చాలా సరదాగా పాత రోజులను గుర్తు చేసుకున్నాం.

- కొలిపాక నర్సయ్య,
నిర్వహక కమిటీ సభ్యుడు (లింగంపల్లి)

అందరినీ కలుస్తామనుకోలేదు

వజ్రోత్సోవ వేడుకల్లో ఇలా అందరినీ కలుస్తామనుకోలేదు. మా స్నేహితులు, ఉపాధ్యాయులను చూస్తే అప్పటి రోజులు గుర్తుకు వస్తున్నాయి. హన్మాజీపేట పాఠశాలలో 1983-84లో పదోతరగతి పూర్తి చేసుకున్నాం. దాదాపు 40ఏండ్ల తర్వాత ఆసలు కాలుస్తామో..లేమో అనుకున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొని సమయాన్ని కేటాయించేలా చేసిన వజ్రోత్సవ నిర్వహణ కమిటీకి అందరం రుణపడి ఉంటాం. ఇలా ప్రతి సంవత్సరం కలిస్తే బాగుంటుంది.

- ఈ వసుంధర, వేములవాడ

కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న నాయకులు

ముస్తాబాద్, ఫిబ్రవరి 23: రాష్ట్ర సాధకులు, తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన కేసీఆర్, ఐటీ రంగాన్ని దేశంలోని అగ్రగామిగా నిలిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మండల బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో వారు ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బడ్జెట్‌ల్ బండి సంజయ్, కేబినెట్ మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్రానికి చిల్లి గవ్వ తీసుకొచ్చే చాత కాలేదని, జాతీయస్థాయిలో వారి పదవుల కోసం పాకులాడే మీకు ప్రాంత అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదన్నారు. రాష్ట్రంలో 8 మందిని ఎంపీలుగా గెలిపిస్తే తెలంగాణ కోసం కొట్లాడి నిధులు తెచ్చే బాధ్యత మీకు లేదా? అని ప్రశ్నించారు. మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ సర్వర్ పాషా, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు శీలం స్వామి, నాయకులు రాజు, అన్వర్, నర్సింలు, బాలయ్య, ఎల్లం, ఎండీ జహంగీర్, సత్యం గౌడ్, వెంకటేశ్, సుదర్శన్ దపాల్గొన్నారు.

సిరిసిల్లలో ఎమర్జెన్సీ రోజులు తలపిస్తున్నయ్

బీఆర్ఎస్ నేత బొల్లి రామ్మోహన్



జిల్లెల్లలో రాజిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు బొల్లి రామ్మోహన్, మాట్ల మధు

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 23: అక్రమ అరెస్టులతో సిరిసిల్లలో ఎమర్జెన్సీ రోజులు తలపిస్తున్నాయని బీఆర్ఎస్ నేత బొల్లి రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం జిల్లెల్ల గ్రామంలో రైతు రాజిరెడ్డి కుటుంబ సభ్యులను ఆయన పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, రాజిరెడ్డి అరెస్ట్‌ను బీఆర్ఎస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే అక్రమ అరెస్టులను ఆపాలని డిమాండ్ చేశారు. పిపోటి చట్టం ప్రకారం గ్రామాల్లో రెవెన్యూ అధికారులు సదరు భూములను రైతులకు రెగ్యులరైజ్ చేశారని తెలిపారు. ప్రజా వ్యతిరేకతను కాంగ్రెస్ నాయకులు త్వరలోనే చూస్తారన్నారు. గ్రామగ్రామానా కాంగ్రెస్ నేతలను తరిమికొట్టే రోజులు వస్తాయన్నారు. మాట్లాడలేని స్థితిలో ఉన్న రాజిరెడ్డిని అరెస్టు చేయడం బాధాకరమన్నారు. పిపోటి చట్టం ప్రకారం.. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారందరిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ నాయకులను మాత్రమే జైలుకు పంపిస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం తీసుకుంటున్న భూములు తిరిగిచ్చే వరకు మేము న్యాయ పోరాటం చేస్తామన్నారు. కేటీఆర్ ఆదేశాలతో రాజిరెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తామని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ మాట్ల మధు మాట్లాడుతూ రాజిరెడ్డి అనే రైతు అరెస్ట్ భాధాకరమన్నారు. రెవెన్యూ అధికారులు స్వయంగా సర్వే చేసి చట్టం ప్రకారమే భూముల క్రమబద్ధీకరణ చేశారన్నారు. అన్ని పార్టీల నాయకులకు ఈ తరహాలో భూములు ఉన్నప్పటికీ కేవలం బీఆర్ఎస్ వారిని మాత్రమే జైలుకు పంపడం సరికాదన్నారు. రాజిరెడ్డి వంటి సౌమ్యుడిపై తప్పుడు కేసు పెట్టి అరెస్ట్ చేయడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ నాయకులకు సైతం వందల ఎకరాల భూములు ఉన్నాయన్నారు. అమ్మిన వారికి లేని బాధ మీకెందుకని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ కావాలనే మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ తంగళ్లపల్లి మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, మాజీ ఎంపీపీ పూసపల్లి సరస్వతి, తదితర నాయకులున్నారు.

గుండారంలో ట్యాంకర్ నీళ్లు

'నమస్తే' కథనానికి స్పందన

గుండారంలో ట్యాంకర్‌తో నీళ్లు పోస్తున్న సిబ్బంది

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 23: ఎల్లారెడ్డిపేట మండలం గుండారంలో 'తాగునీటి సమస్య పరిష్కరించండి' శీర్షిక పేరిట నమస్తే తెలంగాణలో ఆదివారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. తాత్కాలికంగా పోచమ్మతండా కాలనీవాసులకు ట్యాంకర్ ద్వారా తాగునీటిని సరఫరా చేశారు. కాగా, పూర్తి స్థాయిలో సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై ఏఈ సంతోష్‌ను వివరణ కోరగా, పోచమ్మతండా వాసుల కోసం మూడావత్‌తండాలో ఉన్న 40వేల లీటర్ల ట్యాంకు నుంచి తాగునీరు రావాల్సి ఉందన్నారు. అయితే సీసీరోడ్డు పనులు కారణంగా పైపులు ధ్వంసమై నీళ్లు రావడం లేదన్నారు. రెండుమూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

గోదాం నుంచి ట్రాక్టర్, బటన్ల మిషన్ చోరీ

ముస్తాబాద్, ఫిబ్రవరి 23 : మండలకేంద్రంలో శుభోదయ మండల సమాఖ్య కార్యాలయం ప్రక్కనున్న గోదాంలోని ట్రాక్టర్, దుస్తులకు గుండీలు పెట్టే మిషన్ గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు మండల సమాఖ్య సిబ్బంది తెలిపారు. 2022లో రైతు నేస్తం కస్టమ్ హైరింగ్ సెంటర్ ఏర్పాటు చేసి, రైతులకు వ్యవసాయానికి పనిముట్లు అద్దెకు ఇచ్చేందుకు మహిళా సమాఖ్య నిధులు సుమారు రూ. 9 లక్షలతో కొనుగోలు చేసిన ట్రాక్టర్, గుండీలు పెట్టే మిషన్ కొనుగోలు చేశారు. వాటిని పర్యవేక్షించాల్సిన వ్యక్తిని నియమించక పోవడంతో వాటిని గోదాంలో పెట్టి ఉంచారు. రెండు మూడు రోజుల్లో గ్రూప్ సభ్యుల సమావేశం నిర్వహించేందుకు ఐకేపీ సిబ్బంది శనివారం గోదాం శుభ్రం చేసేందుకు కార్యాలయంలో పనిచేసే మహిళ తాళం తీసేందుకు వెళ్లగా, గోదాంకు మరో షెటర్ లాక్ తాళం పగుల కొట్టి ఉండడంతో సిబ్బందికి విషయం తెలుపగా, వారు వచ్చి చూడగా, ట్రాక్టర్‌తో పాటు గుండీలు కుంటే మిషన్ కనిపించక పోవడంతో పైఅధికారులకు విషయం వివరించినట్లునట్లు తెలిపారు. ఈ విషయంపై మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అలువాల దేవిక పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

పెండింగ్ జీతాలు మంజూరు చేయాలి

గంభీరావుపేట, ఫిబ్రవరి 23: ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న తమ జీతాలు వెంటనే మంజూరు చేయాలని పలు పాఠశాలల స్కావెంజర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసుకున్న సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. పాఠశాలల పరిశుభ్రతకు పాటుపడుతున్న తమను గుర్తించకుండా, జీతా లివ్వకుండా ఇబ్బందులు పెట్టడం సమంజసం కాదన్నారు. ఇక్కడ సంఘం జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్, నాయకులు సునిత, దేవయ్య, లచ్చవ్వ, వనిత, వెంకటేశ్ ఉన్నారు.

డాక్టరేట్ పొందిన సలీంను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆత్మీయ సన్మానం

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 23 : ప్రచారం రంగంలో కొనసాగుతూ సామాజిక సేవ కార్యక్రమాల నిర్వహణలో డాక్టరేట్ అందుకున్న సలీంను బీఆర్ఎస్‌ను నాయకులు అభినందించారు. ఈ మేరకు ఆదివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సలీంను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, తదితర నాయకులు ఉన్నారు.

స్వచ్ఛ భారత్ మూల పురుషుడు సంత్ గాడ్గే

జయంతిలో పాల్గొన్న నాయకులు

వేములవాడ, ఫిబ్రవరి 23: స్వచ్ఛభారత్ మూల పురుషుడు సంత్ గాడ్గే బాబా అని బీసీ సాధికారిక రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని బీసీ సాధికారత కార్యాలయంలో సంత్ గాడ్గే బాబా 149వ జయంతి నిర్వహించారు. రూరల్ మండల రజక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అంటరాని తనంపై అలుపెరగని పోరాటం చేశారని దేవయ్య కొనియాడారు. జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్, రజక సంఘం అధ్యక్షుడు లింగంపల్లి దేవయ్య, మెరుగు జల, చింతలకోటి రామస్వామి, ముద్దాం తిరుపతి, కాసర్ల శ్రీనివాస్, కుంభం రవి, బుర్గుపెల్లి రామస్వామి, ఇస్తారీ, బురుగు గడ్డ శ్రీనివాస్, చందనం సత్యనారాయణ, భూమయ్య ఉన్నారు.

బోయినపల్లి /ఎల్లారెడ్డిపేట : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 23: అల్మాస్‌పూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2002-03 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ముందుగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాతో సన్మానించారు. పలువురు పూర్వవిద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని రోజంతా ఆనందంగా గడిపారు.

బోయినపల్లి, (వేములవాడ) ఫిబ్రవరి 23: మండలంలోని విలాసాగర్ ప్రభుత్వ పాఠశాల 2002-03 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. విలోసాగర్‌లోని సిరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ముందుగా ఉపాధ్యాయులు భూంరెడ్డి, అజీం, వెంకటేశం, శంకరయ్యను శాలువాతో సన్మానించారు. అనంతరం ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

'యూరియా కోసం రైతుల తిప్పలు'

గంగాధర, ఫిబ్రవరి 23 : సరిపడా యూరియా సరఫరా లేకపోవడంతో రైతులు తిప్పలు పడుతున్నట్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్ రావు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో గత పదేళ్లలో యూరియా కొరత రాలేదని, సకాలంలో ప్రభుత్వం సరిపడా యూరియాను సరఫరా చేయడంతో ఇబ్బంది లేకుండా రైతులు కావాల్సిన మేర తీసుకువెళ్లినట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 20 ఏండ్ల కిందటి పరిస్థితి మళ్లీ వచ్చిందని, ఆనాటి కాంగ్రెస్ పాలనలో రైతులు ఏవిధంగా యూరియా కోసం సొసైటీల వద్ద చెప్పులు లైన్‌లో పెట్టి ఎదురు చూశారో, ప్రస్తుతం అలాంటి దుస్థితే మళ్లీ రాష్ట్రంలో చూస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం, అధికారులు, స్పందించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

లక్ష్యం పెద్దదై ఉండాలి

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 23: విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యం పెద్దదై ఉండాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ వసంత విద్యార్థులకు సూచించారు. ఆదివారం ఇంటర్ మీడియట్ రెండో సంవత్సరం విద్యార్థులకు జరిగిన వీడుకోలు కార్యక్రమంలో మాట్లాడారు. రానున్న వార్షిక పరీక్షలు మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఇక్కడ అధ్యాపక, అధ్యాపకేతర బృందం ఉన్నారు.

పేదింటి లచ్చవ్వను ఆదుకోండి

- ఇంటి పెద్దదిక్కుకు రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు
- చికిత్స కోసం రూ.5లక్షలు అత్యవసరం
- దిక్కుతోచని స్థితిలో కుటుంబ సభ్యులు
- ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు

కోనరావుపేట, ఫిబ్రవరి 23: రెక్కాడితేగానీ డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన ఓ ఇంటి పెద్ద దిక్కు అయిన మహిళ రోడ్డు ప్రమాదం తీవ్రంగా గాయపడింది. వైద్య చికిత్స కోసం రూ.5లక్షలు అత్యవసరం కాగా, దాతలసాయం కోసం బాధిత కుటుంబ సభ్యులు ఎదురు చూస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన నలిమేటి లచ్చవ్వ కూలీ చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నది. భర్త కాశయ్య గతంలోనే మృతిచెందగా, ఇద్దరు కొడుకులు ఉన్నారు. బుధవారం పెద్ద కొడుకు బాబుతో కలిసి ద్విచక్ర వాహనంపై కూలీకి బయలుదేరింది. మామిడిపల్లి-హన్మాజీపేట గ్రామాల మధ్యలోని ఆర్‌అండ్‌బీ ప్రధాన రోడ్డుపై ఏర్పడిన గుంతలో నుంచి బైక్ వెళ్లగా, లచ్చవ్వ కిందపడిపోయింది. కాలు రెండుచోట్ల విరిగిపోగా.. హుటాహుటిన సిరిసిల్లలోని ఓ దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు చికిత్త కోసం సుమారు రూ.5లక్షల వరకు ఖర్చవుతుందని చెప్పారు. దాతలు ముందుకువచ్చి సాయం అందించాలని లచ్చవ్వ కుటుంబసభ్యులు కోరుతున్నారు.

సాయం అందించేవారు సంప్రదించాల్సిన వివరాలు:
బ్యాంక్ పేరు: స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
బ్రాంచ్: వేములవాడ
ఖాతాదారు పేరు: నలిమేటి బాబు
బ్యాంక్ అకౌంట్ నంబర్: 62269963340
ఐఎఫ్‌సీకోడ్: SBHY0020147
ఫోన్ పే, గూగుల్ పే నంబర్: 6309672565

చికిత్స పొందుతున్న లచ్చవ్వ

బాధిత కుటుంబానికి సాయం

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 23: పదిరకు చెందిన బసిరెడ్డి పెంటారెడ్డి మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబానికి రెడ్డి సంఘం సాయం అందించింది. ఆదివారం సంఘం మండలాధ్యక్షుడు గుండాడి వెంకట్‌రెడ్డి, సంఘం సభ్యులు బాధిత కుటుంబానికి పరామర్శించి భరోసానిచ్చారు. ఈ సందర్భంగా తక్షణ సాయంగా రూ.10 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో పద్మారెడ్డి, లక్ష్మారెడ్డి, కొండె చందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

తప్పిన ప్రమాదం

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 23: వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ బస్టాండ్ సమీపంలో స్వాగత తోరణంకు లారీ ఢీ కొనడంతో పెద్ద ప్రమాదం తప్పింది. తిప్పాపూర్ బిడ్జి వద్ద ఏర్పాటు చేసిన స్వాగత తోరణానికి మహారాష్ట్రకు చెందిన లారీ ఢీ కొనడంతో ఒకవైపు వంగిపోయింది. అలాగే విద్యుత్ అంతరాయం ఏర్పడింది. అక్కడే ఉన్న సెస్ సిబ్బంది విద్యుత్ లైట్లను ఆర్పివేసి మరమ్మతుల అనంతరం తిరిగి పునరు ద్ధరించారు. ప్రమాదం జరిగే సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

సంస్కృతంలో వేములవాడ వాసికి డాక్టరేట్

నక్క సులక్షణ

వేములవాడ, ఫిబ్రవరి 23 : ఉస్మానియా యూనివర్సిటీలో సంస్కృత విభాగంలో వేములవాడకు చెందిన నక్క సులక్షణ డాక్టరేట్ పొందారు. హైదరాబాద్ పట్టణంలో సంస్కృత అధ్యాపకురాలుగా పనిచేస్తున్న నక్క సులక్షణ శ్రీ వెంకటేశ చెంపు ప్రబంధాత్మక ఆధ్య అనే అంశంపై ఓయూ సంస్కృత విభాగం డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ కే వరలక్ష్మి ఆధ్వర్యంలో డాక్టరేట్ పూర్తి చేశారు. నగరంలోని సంస్కృత కళాశాలలోనే డిగ్రీ వరకూ చదువుకొని అనంతరం ఉస్మానియా యూనివర్శిటీ నుంచి ఎంఏ సంస్కృతం, ఏం ఫీల్ పట్టా సాధించడమే కాకుండా నేడు పీహెచ్డీ సాధించడం సంతోషంగా ఉందన్నారు. సంస్కృత కళాశాల విద్యార్థి, అధ్యాపక బృందం, పాఠశాల ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు నక్క సులక్షణకు అభినందనలు తెలిపారు.

సీఐడీ ఎస్పీగా గర్జనపల్లి వాసి

రాంరెడ్డి

వీర్నపల్లి, ఫిబ్రవరి 23 : ఇటీవల జరిగిన ఐపీఎస్‌ల బదిలీల్లో మండలంలోని గర్జనపల్లికి చెందిన భూక్యా రాంరెడ్డినాయక్‌ని హైదరాబాద్ సీఐడీ ఎస్పీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1989లో పోలీస్‌శాఖలో ఎస్ఐగా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి, అంచెలంచెలుగా ఐపీఎస్ వరకు ఎదిగారు. తన ఉద్యోగ జీవితంలో ఉత్తమ ప్రతిభ చూపినందుకు పోలీస్ సేవా పతకం, పోలీస్ ఉత్తమ సేవా పతకం, ప్రధాన మంత్రి ప్రాణ రక్షణ అవార్డు, పోలీసు మహోన్నత సేవా పతకాలు అందుకున్నారు. ఈ ఏడా ది ఫిబ్రవరి 10-15 వరకు జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో జరిగిన '68వ అల్ ఇండియా పోలీస్ మీట్'లో తెలంగాణ జట్టుకు టీం మేనేజర్‌గా వ్యవహరించారు. ఈ మీట్‌లో తెలంగాణ టీం 6 బంగారు, 4 వెండి, 8 కాంస్య పతకాలు సాధించగా, ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. కాగా, సీఐడీ ఎస్పీగా రాంరెడ్డి ని యామకంపై గ్రామస్తులు ఆదివారం హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధి పనులకు మోక్షమెప్పుడో..

కోనరావుపేట, ఫిబ్రవరి 23 : నిమ్మపల్లి గ్రామంలో ఆరు, ఏడు వార్డులు అభివృద్ధికి నోచుకోవడం లేదని విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు పూజ్యం కార్తీక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయినా అభివృద్ధిపై కాంగ్రెస్ నాయకులు బూటకపు హామీలు ఇస్తూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. ప్రధానంగా వార్డులో డ్రైనేజీ, సీసీ రోడ్డు లేక తీవ్ర ఇబ్బంది ఉందని, ఈ విషయం ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తక్షణమే ప్రజల సమస్యలను పరిష్కారించేందుకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పలువురు నేతలు ఉన్నారు.

పాఠశాలకు రూ. లక్ష విరాళం

విరాళం అందజేస్తున్న డాక్టర్ మనోహర్

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 23 : పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌కి వేములవాడ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు మనోహర్ ఆదివారం రూ. లక్ష విరాళాన్ని స్కూల్ అభివృద్ధి కోసం స్కూల్ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ, 44 ఏండ్లుగా వేల మంది విద్యార్థులకు విద్యతో పాటు సంస్కారం అందిస్తూ క్రమశిక్షణ, దేశభక్తితో కూడిన అత్యుత్తమ పౌరులను సరస్వతీ శిశుమందిర్ సమాజానికి అందిస్తుందన్నారు. పాఠశాలలో మెరుగైన వసతుల కోసం తనవంతు సాయంగా విరాళం ఇచ్చినట్లు తెపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి గర్శకుర్తి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానాచార్యులు చిలు గట్టు, కోశాధికారి నమిలకొండ నరహరి, కమిటీ కార్యదర్శి మొటూరి మధు, సహకార్యదర్శి కొక్కు గోపాల్, సభ్యులు కొమురవెల్లి సంతోష్, మామిడిపెల్లి కృష్ణమూర్తి, పూర్వ విద్యార్థులు, మాతాజీలు, సహ ప్రధానాచార్య మెరుగు శారద ఉన్నారు.

పుస్తె, మట్టెలు అందజేత

పుస్తె, మట్టెలు అందజేస్తున్న డైరీ సభ్యులు

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 23 : మండలంలోన తెనుగువాని పల్లె గ్రామానికి చెందిన కరీంనగర్ డైరీ సభ్యుడు గొడుగు రాజమల్లయ్య కూతురు వివాహం ఆదివారం కాగా, కల్యాణ మస్తు పథకం ద్వారా కరీంనగర్ డైరీ సభ్యులు పుసె, మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా డైరీ సూపర్ వైజర్ గుర్రం సతీశ్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పాల డైరీలో సభ్యుల కుటుంబాల్లో ఆడపిల్లల వివాహం జరగగా కల్యాణ మస్తు పథకం ద్వారా పుస్తే,మట్టెలు అందిస్తుందన్నారు. డైరీ అధ్యక్షుడు బాలమ